బాధ్యతలకు నిలబడు!

**A P T F**

స్థాపితం : 1947
రిజిస్టర్డ్ నెం. 257
రికగ్నిషన్ జీ.వో. నెం.167

హక్కులకై కలబడు!!

# ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్

సింగరాజు భవన్, 29-7-22, సూర్యారావుపేట, విజయవాడ-2, ఫోన్: 2433505
చెన్నుపాటి లక్ష్మయ్య భవన్, 5-9-839, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-1, ఫోన్: 23232616

అధ్యక్షులు :
**యన్. రఘురామిరెడ్డి**
M.A.,B.Ed.,
Cell : 94904 81577

ప్రధానకార్యదర్శి :
**పి. పాండురంగవరప్రసాదరావు**
B.Sc.,B.Ed.,
Cell : 94408 83829

## ఉపాధ్యాయుల బదిలీలు - 2015

*ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో), ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏ.పి.టి.ఎఫ్ 257)ల కృషి ఫలితంగా ఎట్టకేలకు మన రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు ఆమోదముద్రలభించింది. ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్‌కు ఆదేశాలను జి.ఓ.నెం. 63. తేది. 31-08-2015 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లా పరిషత్/మండల పరిషత్/ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అందరికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఈ ఉత్తర్వుల విడుదలతో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఇంతకు ముందు ఉన్న ఉత్తర్వులు, మార్గదర్శకాలు అన్ని రద్దవుతాయి.*

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల (క్రమబద్ధీకరణ, బదిలీలు) నిబంధనలు 2015-16.

### ముఖ్యాంశాలు:

1. ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల (క్రమబద్దీకరణ, బదిలీలు) నిబంధనలు 2015-16గా పరిగణింపబడతాయి.
2. ఈ ఉత్తర్వులు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు వర్తిస్తాయి.
3. ఈ ఉత్తర్వులు విడుదలైన క్షణం నుంచి వర్తిస్తాయి.

### బదిలీ కౌన్సిలింగ్ :

1. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
2. కమిషనర్ పాఠశాల విద్య వారు షెడ్యూల్‌ను విడుదల చేస్తారు.

### బదిలీలకు అర్హతలు :

1. ఎ) ఒక పాఠశాలలో 1-8-2015 నాటికి 8 సం.ల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులు, గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులైతే 5 సం. సర్వీసు పూర్తి చేసిన వారు తప్పనిసరిగా బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలి.
   బి) బాలికా పాఠశాలలో పనిచేస్తున్న 50 సం. వయస్సు కంటే తక్కువ వయస్సు ఉన్నవారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలి.
2. బాలికా పాఠశాలలలకు మహిళలు అందుబాటులోలేని పక్షంలో 50 సం. వయస్సు దాటిన పురుషులను నియమించవచ్చు.
3. 1-8-2015 నాటికి ఒక పాఠశాలలో రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.
4. హేతుబద్ధీకరణ ద్వారా కదలవలసినవారు సర్వీసుతో నిమిత్తం లేకుండా బదిలీకి దరఖాస్తు చేయవచ్చును.
5. ఎన్.సి.సి. అధికారిగా 8 సం. సర్వీసు పూర్తి చేసిన తరువాత యన్.సి.సి. యూనిట్ ఉన్న పాఠశాలకు బదిలీ చేయాలి. సాధ్యం కాకపోతే వారికి వేరే పాఠశాలలకు బదిలీ చేయాలి. అక్కడ యన్.సి.సి. యూనిట్ ప్రారంభించాలి.
6. ఒకే మేనేజ్‌మెంట్ లోపల మరియు మైదాన ప్రాంతం వారు ఆ ప్రాంతంలోనికి, ఏజెన్సి ప్రాంతం వారు ఆ ప్రాంతంలోనికి మాత్రమే బదిలీలు జరుగుతాయి.
7. ఉర్దూ ప్రథమ భాషగా లేదా ఉర్దు ప్రధాన సబ్జెక్టుగా చదివిన వారిని ఉర్దూ మీడియం పాఠశాలల్లో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

### ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ - ఉమ్మడిగా వచ్చేవి :

1. ఎ) ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాల సర్వీసు 1-8-2015 నాటికి పూర్తయివడానికి కేటరిగి 4-5 పాయింట్లు, కేటగిరి 3-3 పాయింట్లు, కేటగిరి 2-2 పాయింట్లు, కేటగిరి 1-1 పాయింట్లు.
   బి)కేటగిరి 1 - 20% అంతకంటే ఎక్కువ హెచ్.ఆర్.ఎ. ఉండాలి.
   కేటగిరి 2 - 14.5% హెచ్.ఆర్.ఎ. ఉన్నవి.
   కేటగిరి 3 - 12% హెచ్.ఆర్.ఎ. ఉన్నవి.
   కేటగిరి 4 - 12% హెచ్.ఆర్.ఎ. ఉండి, అన్ని వాతావరణాలలోను ప్రయాణించుటకు అనువైన రోడ్డు మార్గం లేని గ్రామాలు.
   సి)పంచాయితీ రాజ్ శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీర్ గారిని సంప్రదించి, జిల్లా కలెక్టర్ గారు కేటగిరి 4 గ్రామాల జాబితాను ప్రచురిస్తారు.
2. 1-8-2015 నాటికి అన్ని కేటగిరిలలోను చేసిన మొత్తం సర్వీసుకు ప్రతి సంవత్సరానికి 0.5 పాయింట్లు.

### 3. ప్రతిభ ఆధారిత పాయింట్లు :

1. జాతీయ, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారు - 5

**2.సంస్థాగత ప్రతిభ** (ఇన్‌స్టిట్యూషన్ రిలెటెట్ పర్ఫామెన్స్)

ఎ) గత సంవత్సరం కంటె 10 నుండి 20% ఎన్‌రోల్‌మెంట్ పెంపుదల చైల్డ్ ఇన్ఫో ఆధారంగా - 2

బి) విద్యార్థుల సగటు 95% కంటె ఎక్కువ - 2
90-95% - 1

సి) 100% తరగతి మార్పు - ప్రభుత్వ పాఠశాలలలో చేరితే 5 నుండి 6, 7నుండి 8, 8 నుండి 9 - 3

డి) 3,5,8 తరగతులు సాధించిన గ్రేడ్ల ఆధారంగా,
- 80% కంటె ఎక్కువ ఉంది.
ఎ మరియు .ఎ+ ఉంటే. - 2
2015 ఇ. - ఎ.మరియు ఎ+ వస్తే -
70 నుండి 79.99% మందికి బి+ ఉంటే - 1

ఇ) పదవ తరగతి పరిక్ష ఫలితం= 95-100% - 2
90 నుండి 94.99% - 1

**వ్యక్తిగత ప్రతిభ ఆధారిత పాయింట్లు:**

ఎ) ప్రస్తుత కాడర్‌లో గత 2 సం.లలో ఉపాధ్యాయుని హాజరు
మొత్తం పనిదినాలలో 95% పైన - 3
మొత్తం పనిదినాలలో 90-94.99% - 2

బి) ఉపాధ్యాయుని పిల్లలు గత రెండు సంవత్సరాలు ప్రభుత్వ/ఎయిడెడ్ పాఠశాలలో/చదువుకుంటే (భార్య భర్తలిరువురు ఉపాధ్యాయులైతే ఒకరికే లభిస్తాయి) - 2

సి) పాఠశాలకు నిధులు/ వస్తుసామగ్రి విరాళాలుగా సేకరిస్తే
**గత 2సం.లో** 3 లక్షలు - 3
2 లక్షల నుండి 2.99 లక్షలు - 2
1 లక్షనుండి 1.99 లక్షలు - 1

డి) **10వ తరగతి సంబంధిత సబ్జెక్టులో**
100% ఫలితాలు సాధిస్తే - 3
90% కంటె ఎక్కువ - 2

ఇ) కవిత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలలో విద్యార్థులు పాల్గొంటే ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు ఇద్దరికీ - 1

ఎఫ్) జాతీయ స్థాయి క్రీడలకు - 3
రాష్ట్ర స్థాయి క్రీడలకు - 2
జిల్లా స్థాయి క్రీడలకు - 1
పి.ఇటి & హెచ్.ఎం.లకు

జి) కేటగిరి 4 ప్రాంతంలో పనిచేసే గ్రామాలలోనే నివసించే ఉపాధ్యాయులకు - 2

హెచ్) పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తే - 2
( పై పాయింట్లన్ని గత రెండు సంవత్సరాలకు సంబంధించి ఉన్నపుడే)

**స్పెషల్ పాయింట్లు :**

1. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల జిల్లా/రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు - 10
2. అవివాహతలైన మహిళలకు - 10
3. స్పౌజ్, రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థల, పబ్లిక్ రంగసంస్థల, ఎయిడెడ్ ఉద్యోగులు అయితే (8 సంవత్సరాలకు ఒకసారి ఒకరు మాత్రమే) - 10
4. యన్.సి.సి. అధికారులు ఒక పాఠశాలలో 8 సం. సర్వీసు పూర్తి చేస్తే - 10
5. ఆంగ్ల మాధ్యమం భోధించుటకు, ఆంగ్ల మాధ్యమ పాఠశాలలకు వెళ్ళువారు అంగీకరించిన వారికి - 05
6. గణిత ఉపాధ్యాయునిగా మారుటకు అంగీకరించిన పి.ఎస్. ఉపాధ్యాయులకు - 05
7. మారుమూల ప్రాంతాలలో పనిచేయుటకు ఆసక్తి చూపిన వారికి - 05

**రేషనలైజేషన్ పాయింట్లు :**

రేషనలైజేషన్‌లో బదిలీ కావలసిన వారికి (8 సం. నిండిన వారు అర్హులు కారు) - 10

**పాయింట్లు సమానంగా వచ్చినపుడు :**

ఎ) అంగవైకల్యం 40% కంటె ఎక్కువ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి) కాడర్‌లో సినియర్‌కు ప్రాధాన్యత
సి) పై రెండూ సమానమైతే పుట్టిన తేది ప్రకారం పెద్ద వారికి.

**మైనస్ పాయింట్లు:**

ఎ) క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నా వారికి.
1. మేజర్ పెనాల్టీ - 5
2. మైనర్ పెనాల్టీ - 3

బి) 10వ తరగతిలో 30% కంటె తక్కువ శాతం - 5

సి) 10వ తరగతిలో 30% కంటె తక్కువ వస్తే సంబంధిత ఉపాధ్యాయునికి మరియు ప్రధానోపాధ్యాయునికి - 5

**ప్రాధాన్యతా కేటగిరీలు :**

ఎ) అంగవైకల్యం 70% కంటె ఎక్కువ ఉన్న వారు, ఓ.హెచ్/ దృష్టిలోపం/వినికిడిలోపం.
బి) వితంతువులు.
సి) విడాకులు పొందిన వారు.
డి) కాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ స్టెంట్‌లతో సహా న్యూరోసర్జరీ

APTF VIZAG

టి.బి. మూత్రపిండాల మార్పిడి/డయాలసిస్, వెన్నుపాము సర్జరీ, రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోవుట మొదలైన వ్యాధులు కలవారు.

ఇ) దరఖాస్తు దారుని ఆధారితులు (తల్లి, తండ్రి, పిల్లలు, స్పౌజ్) ఎవరైనా మానసిక వికలాంగులయితే.

ఎఫ్) పుట్టుకతో గుండెలో రంధ్రంతో జన్మించిన పిలలున్న తల్లిదండ్రులకు.

జి) బాల్య మధుమేహంతో బాధపడే పిల్లలున్న వారికి.

**గమనిక :**

1. ఎ,డి.ఇ,ఎఫ్‌లకు జిల్లా మెడికల్ బోర్డు/రాష్ట్ర మెడికల్ బోర్డు జారీ చేసిన ధృవ పత్రం జతపరచవలెను.
2. పి.హెచ్. కోటా వారికి పి.హెచ్.కోటాలో ఎంపికయినట్లు సర్వీస్ రిజిష్టర్‌లో ఉంటే సరిపోతుంది.
3. పై ప్రాధాన్యతలను లేదా స్పెషల్ పాయిట్లు 8 సంవత్సరాలలో ఒక సారి మాత్రమే వినియోగించుకోవలెను.
4. గతంలో ప్రాధాన్యత కేటగిరిలో, లేదా స్పెషల్ పాయింట్లు 8 సంవత్సరాలలోపుగా పొంది, రేషనలైజేషన్‌లో బదిలీ కావలసి వస్తే వారికి మరల ఆ బెనిఫిట్స్ లభిస్తాయి.

హెచ్) ఆంగ్ల మాధ్యమాన్ని కోరుకున్న వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి భవిష్యత్‌లో అవసరమైనపుడు అవసరం మేరకు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలకు, ఆంగ్ల మాధ్యమ బోధనకు నియమించటం జరుగుతుంది. ఇకముందు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులుగా పరిగణిస్తారు.

ఐ) గణిత ఉపాధ్యాయులుగా కోరుకున్న పి.ఎస్. వారిని కూడా అవసరం మేరకే తీసుకోవటం జరుగుతుంది. వారు కూడా ఇకముందు గణిత ఉపాధ్యాయులుగానే పరిగణింపబడతారు.

**ఖాళీల ప్రకటన:**

ఎ) 1. ప్రస్తుతం ఖాళీగా ఉన్నవి, సెలవులో ఉన్నవి మినహాయించి.
2. రేషనలైజేషన్ ఫలితంగా వచ్చిన ఖాళీలు.
3. తప్పనిసరిగా బదిలీ కావసిన వారి ఖాళీలు.
4. కౌన్సిలింగ్‌లో ఉత్పన్నమయిన ఖాళీలు.

బి) ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తికి ప్రకారం ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో అవసరమైన ప్రదేశాలు.

సి) రేషనలైజేషన్ చేసిన తరువాత అధికారులు ఖాళీలను ప్రకటించవలెను.

## 2015 వెబ్ కౌన్సిలింగ్ విధానం

ఉపాధ్యాయుల బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక బృందం దీనికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించింది. సాఫ్ట్‌వేర్ రూపొందించింది. వెబ్ కౌన్సిలింగ్‌కు సంబంధించిన డెమో గత నెలలోనే డి.ఇ.ఓ.లకు ఇవ్వటం జరిగింది. 7-8-2015న రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలకు డెమో ఇవ్వడం జరిగింది. ఫ్యాప్టో పక్షాన ఉన్న ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఇతర ఉపాధ్యాయుల సంఘాలు కూడా హాజరయ్యాయి. డెమో చూసిన తర్వాత సంఘాల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఫ్యాప్టో సూచనలను పరిగణిస్తామని హామీ ఇచ్చారు. స్థూలంగా వెబ్ కౌన్సిలింగ్‌కు సంబంధించిన ప్రక్రియ క్రింది విధంగా సాగుతుంది. బదిలీల ఉత్తర్వులు వెలువడిన తర్వాత, అందులోని అంశాలకు అనుగుణంగా మార్పులు జరగవచ్చు.

ఉపాధ్యాయులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు కొరకు ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించే నాటికి అప్పటికి ఉన్న ఖాళీలు, 8 సంవత్సరములు నిండిన వారి ఖాళీలు, హేతుబద్ధీకరణ ద్వారా వచ్చిన ఖాళీలు మొత్తం జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచుతారు. దరఖాస్తు చేసుకోవటానికి 3 రోజుల గడువు ఉటుంది. దరఖాస్తు చేసుకున్న తరువాత. దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని మండల విద్యాశాఖాధికారి/ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలి. దరఖాస్తుతో పాటుగా అవసరమైన ధృవపత్రాలను పరిశీలించిన పిదప అవి సరిగా ఉన్నాయని ధృవీకరించి, జిల్లా విద్యాశాఖాధికారి వారికి అప్‌లోడ్ చేస్తారు. జిల్లా విద్యాశాఖాధికారి దరఖాస్తు, ధృవపత్రాలను మరోసారి పరిశీలించి ధృవీకరించిన తరువాత దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయునికి ఎన్‌టైటిల్ మెంట్ పాయింట్లు కేటాయించబడతాయి. దరఖాస్తు చేయుటకు గడువు పూర్తయిన తర్వాత ఒక రోజులో పాయింట్ల కేటాయింపు పూర్తవుతుంది. ఆ తర్వాత రోజు ప్రాధాన్యత క్రమపు జాబితా వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. ఈ తాత్కాలిక ప్రాధాన్యతా జాబితాపై అభ్యంతరాలున్నచో, అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో పంపించవలెను. అభ్యంతరాలు తెలియచేయుటకు రెండు లేదా మూడు రోజుల సమయం ఇస్తారు. అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత తుది ప్రాధాన్యతా క్రమజాబితాను విడుదల చేసి వెబ్‌నైట్‌లో ప్రదర్శిస్తారు. దరఖాస్తుదారులు తదు ప్రాధాన్యత క్రమజాబితాను పరిశీలించి, తమ క్యాడర్‌లో ఎవరు దరఖాస్తు చేశారు. అయితే అభ్యర్థులు ఇక్కడ గమనంలోనికి తీసుకోవలసిన అంశాలు రెండు ఉన్నాయి. ఒకటి ప్రాధాన్యతా క్రమజాబితాలో తమ వరుస సంఖ్య కంటే వెనుక ఉన్నవారి పాఠశాలను కూడా ఎందుకొనే (ఒ.పి.టి. చేసుకొనే) అవకాశం ఉన్నది. గత కౌన్సిలింగ్‌లలో ఆ అవకాశం ఉండేది కాదు. అందువలన మరిన్ని పాఠశాలలను ఎంపిక చేసుకోవచ్చు. కావున దీనిని దృష్టిలో ఉందుకొని ఆప్షన్‌లు ఇవ్వాలి. రెండవ అంశం: ఒకసారి కన్ఫర్మ్ చేసిన తరువాత మీ ప్లేస్ కూడా ఖాళీల జాబితాలలోనికి వెళ్ళిపోతుంది. అయితే ప్లేస్ పోతుందని భయపడనక్కరలేదు. కన్ఫర్మ్ చేసుకొన్న తరువాత వెంటనే మీ మొబైల్‌కు ఒక పాస్వర్డ్ వస్తుంది. ఆ పాస్ వర్డ్‌తో వెబ్ సైట్‌లోనికి లాగ్‌ఇన్ అయితే మీ కేడర్‌కు సంబంధించిన ఖాళీలు అన్నీ ప్రత్యక్షమవుతాయి. మీకు కావలసిన ఖాళీలను ప్రాధాన్యతా క్రమంలో మౌస్ క్లిక్ ద్వారా ఎంపిక చేసుకోవాలి. తప్పనిసరిగా బదిలీ కావసిన ఉపాధ్యాయులు తమ కేడర్‌లో ప్రదర్శించిన అన్ని ఖాళీలకు ప్రాధాన్యతా క్రమం ఇవ్వాలి. అంటే అన్నింటినీ వారివారి ప్రాధాన్యతలకనుగుణంగా ఎంపిక చేసుకోవాలి. లేనిచో మీరు ఆప్షన్ ఇచ్చినట్లు కాదు. అంటే ఒక కేడర్‌లో 500 ఖాళీలు (అన్ని రకాలు

కలిపి, దరఖాస్తులు చేసుకొని కన్ఫర్మ్ చేసిన వారి ఖాళీలతో సహా) ఉంటే అన్నింటికి ఆప్షన్ ఇవ్వవలసిందే. తప్పనిసరిగా బదిలీ కావలసిన అవసరం లేకున్నా దరఖాస్తు చేసుకొన్నవారు (అంటే 2 సం.లు సర్వీసు నిండి 8 సం.లు పూర్తికాని వారు) తమకు అవసరమైన పాఠశాలలను మాత్రమే ఎంపిక చేసుకోవచ్చు. దీనికి గరిష్ట పరిమితి 199 అన్నారు. కాని ఇంకా పెంచే అవకాశం ఉంది. అయితే వీరు ఎన్ని ఆప్షన్లు ఇచ్చినా, చివరి ఆప్షన్‌గా తాము పనిచేస్తున్న పాఠశాలను తప్పనిసరిగా చేర్చాలి. ఒక ఉపాధ్యాయుడు 4 పాఠశాలలను ఆప్ట్ చేసుకొన్నా డనుకొందాం 5వ ఆప్షన్ కేటాయింపబడుతుంది. అంటే తన పాఠశాలలోనే తాను సురక్షితంగా ఉంటాడు. బదిలీలన్ని 2013 బదిలీల సందర్భంగా విడుదల అయిన జి.ఓ.నెం. 33 ప్రకారమే జరుగుతాయి. క్రింది సూచించిన కొన్ని మార్పులు జరగవచ్చు.

వెబ్‌లో ఆప్షన్స్ ఇచ్చిన తరువాత వాటిని మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. ఎడిట్ ఆప్షన్‌లోకి వెళ్ళి మీ ఆప్షన్స్‌ను మార్చుకోవచ్చును. ఈ అవకాశం రెండుసార్లు మాత్రమే ఉంటుంది. వెబ్ ఆప్షన్స్ ఇచ్చిన తరువాత 5 రోజులలో బదిలీ ఉత్తర్వులు వెబ్‌సైట్ నుండి తీసుకోవచ్చును. బదిలీ జరిగిన విషయం మొబైల్‌కు మెసేజ్ వస్తుంది.

## బదిలీ కమిటీలు :

### ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు:

1. డి.యస్.ఇ. నామినేట్ చేసిన సీనియర్ అధికారి - కార్యదర్శి, -ఆర్.జె.డి. - సభ్యులు, డి.ఇ.ఓ. - సభ్యులు. సంబంధిత ఆర్.జె.డి వారు బదిలీ ఉత్తర్వులను జారీ చేస్తారు.

### జి.ప. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు :

1. జిల్లా పరిషత్ ఛైర్మన్/స్పెషల్ అఫీసర్ - ఛైర్మన్. కలెక్టర్/జాయింట్ కలెక్టర్ - సభ్యులు, ఆర్.జె.డి. లేదా వారి నామినీ - సభ్యకార్యదర్శి, జి.ప. ముఖ్యకార్యనిర్వహణాధికారి - సభ్యులు. సంబంధిత ఆర్.జె.డి వారు బదిలీ ఉత్తర్వులను జారీ చేస్తారు.

### ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు:

కలెక్టర్/జాయింట్ కలెక్టర్ - ఛైర్మన్, జి.ప.సి.ఇ.ఓ. - సభ్యులు, డి.ఇ.ఓ. - సభ్య కార్యదర్శి

### జి.ప. ఉన్నత పాఠశాలల/మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులకు:

జి.ప. ఛైర్మన్/స్పెషల్ అఫీసర్ - ఛైర్మన్, కలెక్టర్/జాయింట్ కలెక్టర్ - సభ్యులు, జి.ప.సి.ఇ.ఓ - సభ్యులు, డి.ఇ.ఓ. - సభ్య కార్యదర్శి, ప్రభుత్వ/జి.ప/మండల పరిషత్ ఉపాధ్యాయులకు సంబంధిత డి.ఇ.ఓ.బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తారు.

### బదిలీ ఉత్తర్వులు:

1. వ్యక్తిగత ఉత్తర్వులు ఇవ్వరాదు, కేటగిరి మొత్తం ఒకే ఉత్తర్వులు ఇవ్వాలి.
2. తప్పనిసరిగా బదిలీ కావలసిన వారు దరఖాస్తు చేసుకొనకపోతే మిగిలి పోయిన ఖాళీలలో కేటాయిస్తారు.
3. ఒక గ్రామంలో 8 సం.లు పనిచేసిన వారిని తిరిగి అదే గ్రామంలోని వేరొక పాఠశాలలోనికి బదిలీ చేయరాదు.
4. ఒక సారి బదిలీ ఉత్తర్వులు జారీ చేసి తరువాత తిరిగి సమీక్షించే అధికారం కమిటీకి లేదు.

### రిలీవ్ అగుట :

1. ఉత్తర్వులు అందిన 7 రోజులలోగా రిలీవ్ అయి కొత్త పాఠశాలలో చేరవలెను.
2. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులలో 50% మందిని మాత్రమే రిలీవ్ చేయవలెను. సీనియర్ టీచర్లను ముందుగా రిలీవ్ చేయవలెను. (సబ్జెక్టు వారీగా).

### ఉదా :

1. ఒక పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉండి బదిలీ అయితే రిలీవ్ చేయరాదు.
2. ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి ఇద్దరూ బదిలీ అయితే జూనియర్‌ను రిలీవ్ చేయరాదు.
3. ముగ్గురు ఉపాధ్యాయులు ఉండి, ముగ్గురూ బదిలీ అయితే ఇద్దరు జూనియర్లను రిలీవ్ చేయరాదు.
4. నలుగురు ఉపాధ్యాయులు ఉండి, నలుగురూ బదిలీ అయితే ఇద్దరు జూనియర్లను రిలీవ్ చేయరాదు.

### పై అధికారులకు అప్పీలు :

1. జిల్లా విద్యాశాఖాధికారికి వ్యతిరేకంగా అప్పీలును ఆర్.జె.డికి చేయాలి. ఆర్.జె.డి. గారికి వ్యతిరేకంగా అప్పీలను కమిషన్, పాఠశాల విద్య వారికి అప్పీలు చేయాలి - 10 రోజులలోగానే అప్పీలు చేయాలి.
2. ఈ అప్పీళ్ళను 15 రోజులలోగా పరిష్కరించాలి.
3. ఉపాధ్యాయులు న్యాయ స్థానాలకు వెళ్ళే ముందు నిబంధనల ప్రకారం పై అధికారులకు అప్పీలు చేసుకోవాలి.

### పున: సమీక్ష :

ఏ అంశంపైన అయినా పున:పరిశీలించి, సమీక్షించే అధికారం కమిషనర్, పాఠశాల విద్య వారికి ఉంటుంది. ఉత్తర్వులు మార్పుచేసే, రద్దు చేసే అధికారం కూడా కమిషనర్ గారికి ఉంటుంది.

### తప్పుడు సమాచారం ఇస్తే :

తప్పుడు సమాచారం, తప్పుడు ధృవ పత్రాలు ఇచ్చిన ఉపాధ్యాయులు, అధికారులపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాక చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయి.

APTF VIZAG